సాక్షి
వైఎస్ఆర్ జిల్లా

గురువారం । 15 । అక్టోబర్ । 2026

జగన్మాతా... నమోస్తుతే!

జిల్లాలో దసరా సంబరాలు వైభవంగా సాగుతున్నాయి. అమ్మవారి ఆలయాలు భక్తులతో కళకళలాడుతున్నాయి. బుధవారం నాలుగోరోజు అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులను కరుణించారు. కడప శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారు గజలక్ష్మీ దేవిగా దర్శనమిచ్చారు.

– కడప సిటీ

శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో అమ్మవారికి శ్రీ గజలక్ష్మీదేవి అలంకారం

గరిష్టం/కనిష్టం
36.0/24.4

వాతావరణం

జిల్లాలో బుధవారం 24.4 – 36.0 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంటకు 3.8 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి. గాలిలో తేమ మధ్యాహ్నం 72 శాతం మధ్య నమోదైంది.

న్యూస్‌రీల్

22న ఉద్యోగుల జిల్లాస్థాయి క్రీడా ఎంపికలు

కడప వైఎస్ఆర్ సర్కిల్ : ప్రభుత్వ ఉద్యోగుల జిల్లాస్థాయి క్రీడా ఎంపికలు ఈనెల 22 నుంచి 24 వరకు నిర్వహించనున్నట్లు డీఎస్‌డీవో గౌస్‌బాషా తెలిపారు. కడప నగరంలోని డీఎస్‌ఏ ఇండోర్, అవుట్ డోర్ మైదానాల్లో ఈ ఎంపికలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ ఎంపికలు 19 క్రీడాంశాల్లో ఉంటాయన్నారు. వీటిలో అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, బెస్ట్ ఫిజిక్, క్యారమ్స్, చెస్, క్రికెట్, ఫుట్‌బాల్, హాకీ, కబడ్డీ, ఖోఖో, లాన్ టెన్నిస్, పవర్ లిఫ్టింగ్, షటిల్ బ్యాడ్మింటన్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, యోగా, కుస్తీ వంటి క్రీడాంశాలల్లో ఎంపికలు ఉంటాయన్నారు. జిల్లాస్థాయికి ఎంపికైన వారు ఈ నెల 28 నుంచి 30 వరకు గుంటూరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని వివరించారు.

జిల్లాలో సీఐల బదిలీ

కడప అర్బన్ : జిల్లాలోని పలువురు సీఐలను బదిలీ చేస్తూ కర్నూలు– కడప రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు. వీరిలో ప్రొద్దుటూరు రూరల్ సీఐగా పనిచేస్తున్న ఎం.నాగభూషణ్‌ను కడప వీఆర్‌కు తరలించారు. వీఆర్ అనంతపురంలో పనిచేస్తున్న ఎస్.డి. శివశంకర్ నాయక్‌ను ప్రొద్దుటూరు రూరల్ సీఐగా బదిలీ చేశారు. ప్రొద్దుటూరు 3 టౌన్ సీఐగా పనిచేస్తున్న డి.రామాంజనేయుడును నంద్యాల స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ చేశారు. నంద్యాల స్పెషల్ బ్రాంచ్‌లో పనిచేస్తున్న బి.అశోక్ కుమార్‌ను ప్రొద్దుటూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు గడువు పొడిగింపు

కడప ఎడ్యుకేషన్ : ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాలయం (ఓపెన్‌స్కూల్ సొసైటీ) నిర్వహించే పదవ తరగతి, ఇంటర్ కోర్సులలో ప్రవేశాలకు ఎటువంటి ఆలస్య రుసుం లేకుండా ఈ నెల 31 వరకు గడువు పొడిగించినట్లు డీఈఓ షేక్ షంషుద్దీన్, జిల్లా కో–ఆర్డినేటర్ సాంబశివారెడ్డి తెలిపారు. 14 ఏళ్లు నిండి చదవడం, రాయడం వచ్చినవారు పదో తరగతిలో చేరేందుకు అర్హులని, 15 ఏళ్లు నిండి పదవ తరగతి ఉత్తీర్ణులైన వారు ఇంటర్మీడియట్ కోర్సుల్లో చేరుటకు అర్హులని తెలిపారు.

‘జాతీయ ఇన్‌స్పైర్ మనక్’లో ప్రతిభ

మదనపల్లె సిటీ : న్యూఢిల్లీలో 12వ జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ మనక్ ఎగ్జిబిషన్ అండ్ ప్రాజెక్టు కాంపిటీషన్‌లో అన్నమయ్య జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్థినులు విశేష ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో అవార్డులు సాధించారు. దేశవ్యాప్తంగా అత్యుత్తమంగా నిలిచిన టాప్–40 ప్రాజెక్టులలో స్థానం దక్కించుకున్నారు. 2023–24 విద్యా సంవత్సరానికి బి.కొత్తకోటలోని సిద్దార్థ ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని మహిత ‘ఇంటెలిజెంట్ వెహికల్ విత్ ఆల్కాహాల్ డిటక్షన్ ఫర్ డ్రైవర్స్, స్మార్ట్ హారన్’అనే ఎగ్జిబిట్, రాయచోటి ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన ఎం.సిరి ‘మల్టిఫర్‌ఫస్ అగ్రికల్చర్ రోబో’అనే ఎబ్జిబిట్‌కు జాతీయ స్థాయిలో అవార్డులు అందుకున్నారు. వీరి ప్రతిభపై డీఈఓ సుబ్రమణ్యం, జిల్లా సైన్సు అధికారి శ్రీధర్ హర్షం వ్యక్తం చేశారు.

స్థానిక పోరుకు సై

మున్సిపల్ ఎన్నికల నగారా!

- నగారా మోగింది.. ‘కోడ్’ కూసింది!
- ఇప్పటికే రిజర్వేషన్ల ఖరారు
- ఎన్నికల నిర్వహణపై అధికారుల సన్నద్ధం

కడప సెవెన్‌రోడ్స్ : స్థానిక ఎన్నికలకు నగారా మోగింది. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. జిల్లాలోని ఒక కార్పొరేషన్, ఆరు మున్సిపాలిటీలు, రెండు నగర పంచాయతీలు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీల ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ వివరాలు విడుదల చేశారు. దీంతో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలులోకి వచ్చింది. షెడ్యూల్ విడుదలతో జిల్లాలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ మున్సిపోల్స్‌కు సంబంధించి తమ అభ్యర్థులను ప్రకటించి జోరు కొనసాగిస్తుండగా.. అధికార టీడీపీ మల్లగుల్లాలు పడుతోంది. ఇదిలా ఉంటే ఎన్నికల నిర్వహణపై అధికారులు కసరత్తు ప్రారంభించారు. బుధవారం జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఈ విషయంపై ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్‌తోపాటు ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు.

JAMMALAMADUGU DIVISION
BADVEL DIVISION
PULIVENDULA DIVISION
KADAPA DIVISION
RAJAMPETA DIVISION



ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు ఇలా...

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ కూడా వెలువడింది. ఈనెల 19న ఇందుకు సంబంధించి నోటిఫికేషన్, 21న ఎన్నికల అధికారి నోటీసు జారీతో నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుంది. ఈనెల 23 నామినేషన్ల దాఖలుకు చివరి గడువు. ఈనెల 24న నామినేషన్ల పరిశీలన చేపడతారు. తిరస్కరించిన నామినేషన్లపై ఈనెల 25, 26 తేదీల్లో అప్పీళ్లను స్వీకరిస్తారు. 27న నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదిగా నిర్ణయించారు. అదేరోజు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు. **నవంబరు 3న పోలింగ్** నిర్వహించి 5వ తేది ఓట్ల లెక్కింపు చేపట్టి అదేరోజు ఫలితాలు ప్రకటించనున్నారు.

జెడ్పీటీసీ సభ్యులు	ఎంపీటీసీ సభ్యులు
39	413

జిల్లాలోని మొత్తం వార్డుల సంఖ్య 6006

మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు

గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో నిర్వహించనున్నారు. **మొదటి విడత పోలింగ్ నవంబరు 26న, రెండవ విడత 29న, మూడవ విడత డిసెంబరు 2న** నిర్వహించనున్నారు. జిల్లాలోని ఏ పంచాయతీలను ఏ విడతలో చేర్చాలన్న అంశాన్ని అధికారులతో చర్చించి త్వరలో ఖరారు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీలో వార్డు సభ్యులు, సర్పంచు పదవులకు రిజర్వేషన్లు ఖరారు కావాల్సి ఉంది. ప్రత్యక్ష ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత సంబంధిత స్థానిక సంస్థల్లో పరోక్ష ఎన్నికలు నిర్వహించేందుకు ప్రత్యేక షెడ్యూల్ ప్రకారం చర్యలు చేపట్టనున్నారు.

జిల్లాలోని మొత్తం పంచాయతీలు..	ఎన్నికలు జరిగే పంచాయతీలు	కోర్టు కేసులతో ఎన్నికలు జరగని పంచాయతీలు
619	615	4

ఎన్నికలు జరిగే వార్డుల సంఖ్య 5960

మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్

జిల్లాలో కడప మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 66 వార్డులకు, ప్రొద్దుటూరు మున్సిపాలిటీ 52 వార్డులు, పులివెందుల 40 వార్డులు, జమ్మలమడుగు 32 వార్డులు, బద్వేలు 40, మైదుకూరు 32, రాజంపేట 32, ఎర్రగుంట్ల నగర పంచాయతీ 28, కమలాపురం నగర పంచాయతీలో 23 వార్డులు ఉన్నాయి. వీటికి సంబంధించి ఇదివరకే రిజర్వేషన్లు ఖరారు చేయగా.. కడప కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్లకు బుధవారం రిజర్వేషన్లు ప్రకటించారు. ఈనెల 16వ తేది ఎన్నికల అధికారి నోటిఫికేషన్ విడుదల చేస్తారు. అదేరోజు నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమై ఈనెల 18వ తేది నాటికి ముగుస్తుంది. ఈనెల 19న నామినేషన్ల పరిశీలన, 21న నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదిగా నిర్ణయించారు. అదేరోజు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించనున్నారు. ఈ నెల 28 న పోలింగ్, 30న ఓట్ల లెక్కింపుతోపాటు ఫలితాలు విడుదల కానున్నాయి.

కేఎంసీ వార్డుల రిజర్వేషన్లు ఖరారు

కడపకార్పొరేషన్ : కడప మున్సిపల్ కార్పొరేషన్‌లో డివిజన్ల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. నగరపాలక సంస్థలో మొత్తం 66 డివిజన్లు ఉండగా జనరల్‌కు– 16, జనరల్ మహిళ– 17, బీసీ జనరల్–12, బీసీ మహిళ–12, ఎస్సీ జనరల్–4, ఎస్సీ మహిళ–4, ఎస్టీ–1 సీట్లు కేటాయించారు.

జనరల్ వార్డులు : 1, 4, 5, 7, 8, 10, 15, 16, 19, 21, 24, 25, 26, 40, 45, 49. **జనరల్ మహిళ :** 2, 9, 13, 14, 23, 28, 29, 30, 32, 33, 35, 51, 57, 58, 59, 63, 66. **బీసీ జనరల్ :** 35, 39, 41, 42, 43, 44, 46, 48, 50, 53, 54, 62. **బీసీ మహిళ :** 3, 11, 17, 18, 31, 37, 47, 52, 55, 56, 60, 61. **ఎస్సీ జనరల్ :** 6, 12, 27, 64. **ఎస్సీ మహిళ :** 20, 34, 36, 65. **ఎస్టీ వార్డు :** 22

జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలకు ..

కడప సెవెన్‌రోడ్స్ : జిల్లాలోని జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు చేస్తూ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీధర్ చెరుకూరి నోటిఫికేషన్ విడుదల చేశారు. జిల్లాలో జెడ్పీటీసీ స్థానాలు 39 ఉండగా, అందులో ఒక స్థానం ఎస్టీలకు, ఏడు స్థానాలు ఎస్సీలకు, 12 స్థానాలు బీసీలకు, 19 స్థానాలు అన్‌రిజర్వుడు కింద కేటాయించారు. ఇందులో మహిళలు 19 మంది, జనరల్ 20 మంది ఉన్నారు. అలాగే ఎంపీపీ స్థానాలకు సంబంధించి ఎస్టీలు 1, ఎస్సీలు 7, బీసీలు 12, అన్ రిజర్వుడుకు 19 కేటాయించారు. ఇందులో మహిళలు 19, జనరల్ 20 మంది ఉన్నారు.

జెడ్పీటీసీ స్థానాలు

ఎస్టీ : సుండుపల్లె (జనరల్)

ఎస్సీ : ఒంటిమిట్ట (మహిళ), బద్వేలు (మహిళ), గోపవరం (మహిళ), రాజుపాలెం (జనరల్), అట్లూరు (జనరల్), కమలాపురం (జనరల్), బి.మఠం (జనరల్)

బీసీ : నందలూరు (మహిళ), సీకే దిన్నె (మహిళ), పోరుమామిళ్ల (మహిళ), వేంపల్లె (మహిళ), కాశినాయన (మహిళ), పులివెందుల (మహిళ), పెద్దముడియం (జనరల్), ప్రొద్దుటూరు (జనరల్), ఖాజీపేట (జనరల్), చాపాడు(జనరల్), మైదుకూరు (జనరల్), సిద్దవటం (జనరల్)

అన్ రిజర్వుడు : దువ్వూరు (మహిళ), ఎర్రగుంట్ల (మహిళ), వల్లూరు (మహిళ), వీరబల్లి (మహిళ), కలసపాడు (మహిళ), పెండ్లిమర్రి (మహిళ), వేముల (మహిళ), చక్రాయపేట (మహిళ), లింగాల (మహిళ), బి.కోడూరు (మహిళ), తొండూరు (జనరల్), మైలవరం (జనరల్), సింహాద్రిపురం (జనరల్), జమ్మలమడుగు (జనరల్), వీఎన్ పల్లె (జనరల్), కొండాపురం (జనరల్), చెన్నూరు(జనరల్), ముద్దనూరు (జనరల్), రాజంపేట (జనరల్).

ఎంపీపీ స్థానాలు

ఎస్టీ : పులివెందుల (జనరల్)

ఎస్సీ : చెన్నూరు (మహిళ), ఖాజీపేట (మహిళ), రాజంపేట (మహిళ), చాపాడు (జనరల్), వల్లూరు (జనరల్), పోరుమామిళ్ల (జనరల్), బి.కోడూరు (జనరల్)

బీసీ : రాజుపాలెం (మహిళ), మైలవరం (మహిళ), జమ్మలమడుగు (మహిళ), వీఎన్ పల్లె (మహిళ), ముద్దనూరు (మహిళ), బి.మఠం (మహిళ), కొండాపురం (జనరల్), దువ్వూరు (జనరల్), ఎర్రగుంట్ల (జనరల్), వీరబల్లి (జనరల్), ఒంటిమిట్ట (జనరల్), కలసపాడు (జనరల్)

అన్ రిజర్వుడు : నందలూరు (మహిళ), తొండూరు (మహిళ), సింహాద్రిపురం (మహిళ), పెద్దముడియం (మహిళ), ప్రొద్దుటూరు (మహిళ), మైదుకూరు (మహిళ), అట్లూరు (మహిళ), బద్వేలు (మహిళ), కమలాపురం (మహిళ), సిద్దవటం (మహిళ), సీకే దిన్నె (జనరల్), టి.సుండుపల్లె (జనరల్), పెండ్లిమర్రి (జనరల్), వేముల (జనరల్), వేంపల్లె (జనరల్), కాశినాయన (జనరల్), చక్రాయపేట (జనరల్), లింగాల (జనరల్), గోపవరం (జనరల్).

ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

కడప సెవెన్‌రోడ్స్ : జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సభాభవన్‌లో ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, జేసీ డాక్టర్ నిధి మీనా, రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్‌ఎస్ భావన, డీఆర్వో మల్లికార్జునుడు, ఏఎస్పీ ప్రకాశ్‌బాబు, కేఎంసీ కమిషనర్ భవానీ ప్రసాద్, జెడ్పీ సీఈఓ సుబ్రమణ్యం, జిల్లా పంచాయతీ అధికారి రామచంద్ర ఇతర అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పలు సూచనలు చేశారు.

పంచాయతీ ఎన్నికలకు 11.70 లక్షల ఓటర్లు

జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు 11,70,375 మంది ఓటర్లు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. వీరిలో 5,74,609 మంది పురుషులు, 5,95,707 మంది మహిళలు, 59 మంది ఇతరులు ఉన్నారు. సామాజిక వర్గాల వారీగా ఎస్టీలు 28,581 మంది, ఎస్సీలు 2,18,487 మంది, బీసీలు 4,97,414 మంది, ఓసీ, ఇతర వర్గాలకు చెందిన వారు 4,25,893 మంది ఉన్నట్లు వివరించారు. ఓటర్ల జాబితాల తయారీకి 2026 జనవరి 1వ తేదీని అర్హత తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లాలోని 619 గ్రామ పంచాయతీలకు సుమారు 5,930 పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు వెల్లడించారు. న్యాయస్థానం ఆదేశాల కారణంగా గతంలో ఎన్నికలు జరగని సి.గోపులాపురం, నూకినేనిపల్లి, టి.సుందుపల్లి, ఏడిగపల్లి గ్రామ పంచాయతీలకు కూడా ఓటర్ల జాబితాలను సిద్ధం చేసినట్లు తెలిపారు.

మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష

మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఓటర్ల జాబితాల తయారీ, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది నియామకం, శిక్షణ, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా, గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పత్రాల ముద్రణ వంటి పనులను నిరీ ణత గడువులో పూర్తి చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ సమయంలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సమయాన్ని తప్పనిసరిగా పాటించాలని, అధికారులు నిబంధనల ప్రకారం వ్యవహరించాలని ఆదేశించారు.

పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు

ఒక్కో పోలింగ్ కేంద్రంలో గరిష్ఠంగా 1,000 మంది ఓటర్లకు అవకాశం కల్పించాలని, కనీసం 20 చదరపు మీటర్ల విస్తీర్ణం ఉన్న భవనాలను ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు. ఓటర్లు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. నిబంధనల ప్రకారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో అవసరమైన సమావేశాలు నిర్వహించి, వాటి వివరాలను, చర్చించిన అంశాలను, నిర్ణయాలను తప్పనిసరిగా సమావేశపు మినిట్స్ రూపంలో నమోదు చేయాలని ఆదేశించారు.

ఎన్నికల సామగ్రి, సిబ్బంది నియామకం

ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ పెట్టెల లభ్యతపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమాచారం అందించామని, అదనపు పెట్టెల కోసం ప్రతిపాదనలు పంపామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు, ఇతర సిబ్బంది నియామకానికి కూడా ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు.

మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్, చిత్రంలో ఎస్పీ, జేసీ

ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

కడప అర్బన్ : స్థానిక సంస్థల ఎన్నికలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టనున్నామని ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ అన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఇప్పటికే 1,631 మందిని బైండోవర్ చేసినట్లు వెల్లడించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఆయన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.

11 మందిపై పీడీ యాక్ట్

శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై నిఘా ఉంచినట్లు ఎస్పీ తెలిపారు. ప్రస్తుతం 11 మందిపై పీడీ యాక్ట్ ప్రయోగించామని, మరో 11 మందిపై ఈ చట్టం అమలు కు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల నేపథ్యంలో లైసెన్స్ కలిగిన ఆయుధాలపై ప్రత్యేక దృష్టి సారించామని.. ఇప్పటివరకు 728 లైసెన్స్‌డ్ తుపాకులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ వివరించారు.

– ఎన్నికల నేపథ్యంలో అర్బన్ పరిధిలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించినట్లు ఎస్పీ వెల్లడించారు. ఇందులో 80 ప్రాంతాలను అత్యంత సమస్యాత్మక ప్రాంతాలుగా, మరో 85 సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించినట్లు తెలిపారు.

కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుదాం

- ప్రజలకు పిలుపునిచ్చిన వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డి
- వైఎస్ఆర్‌సీపీ కడప మేయర్ అభ్యర్థిగా బండి దీప్తిరెడ్డి ఖరారు

సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పి. రవీంద్రనాథ్‌రెడ్డి, చిత్రంలో వైఎస్సార్ సీపీ నేతలు కె. సురేష్ బాబు, అంజద్‌బాషా, ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డి తదితరులు

కడప కార్పొరేషన్ : ఎన్నికల హామీలు అమలు చేయని కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి స్థానిక ఎన్నికల రూపంలో ప్రజలకు మంచి అవకాశం లభించిందని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పి. రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ డిప్యూటీ సీఎం అంజద్ బాషా, మాజీ జెడ్పీ చైర్మన్ కె.సురేష్ బాబు, ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు కడప మేయర్ అభ్యర్థిగా బండి దీప్తిరెడ్డి, పులివెందుల మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా వైఎస్ ప్రమీలమ్మ, ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా పోరెడ్డి నరసింహా రెడ్డి, కమలాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా మారుజోళ్ల కవితలను ఎంపిక చేశామని వెల్లడించారు.

మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేశారు

ఎన్నికల మేనిఫెస్టో అంటే భగవద్గీత, ఖురాన్, బైబిల్‌గా భావించి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగించారని రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. డ్వాక్రా మహిళలు, రైతులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, రైతు కూలీలు, అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా పాలన సాగిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేసిందని ధ్వజమెత్తారు. ప్రజలకు వెన్నుపోటు పొడిచిన కూటమికి బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తప్పుడు హామీలిస్తే ప్రజలు గుణపాఠం నేర్పుతారనే భయం ఉంటే భవిష్యత్తులో ఎవరూ ఇలా బూటకపు హామీలు ఇవ్వరని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందన్నారు. మున్సిపల్ ఎన్నికలతోపాటు జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచుల ఎన్నికల్లో కూడా వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తమ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మాజీ మేయర్ పాకా సురేష్ కుమార్, ఎస్ఈసీ సభ్యులు మాసీమ బాబు, ఎస్. యానాదయ్య, మేయర్ అభ్యర్థి బండి దీప్తిరెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పులి సునీల్, షేక్ ఉమైర్, సీహెచ్ వినోద్, అక్బర్ అలీ, షఫీ, షఫీవుల్లా పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. మీ మన్ననలు పొందుతా..

-మేయర్ అభ్యర్థి దీప్తిరెడ్డి

కడప మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్‌గా తనను ఆశీర్వదించాలని బండి దీప్తిరెడ్డి కోరారు. సామాన్య కార్యకర్తనైన తనను మేయర్ అభ్యర్థిగా ఎంపిక చేసిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సహకరించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు పి. రవీంద్రనాథ్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, మాజీ జెడ్పీ చైర్మెన్ కె. సురేష్ బాబులకు ధన్యవాదాలు తెలిపారు. తనను గెలిపిస్తే ప్రజలకు నిజాయితీగా సేవ చేస్తానని, నగరప్రజలకు మెరుగైన పారిశుధ్యం, తాగు నీరు, రోడ్లు, డ్రైనేజీ సౌకర్యం కల్పించి మన్ననలు పొందుతానని తెలిపారు.

కూటమిది కలహాల కాపురం.. వైఎస్సార్‌సీపీలో ఐక్యతా రాగం!

సాక్షి ప్రతినిధి, కడప: స్థానిక ఎన్నికలకు సైరన్ మోగడంతో జిల్లాలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. జిల్లాలో అధికార పక్షం అభ్యర్థుల ఎంపికల్లోనే మల్లగుల్లాలు పడుతుంటే.. వైఎస్సార్‌సీపీలో ఐక్యతా రాగం కనిపిస్తోంది. కూటమి పార్టీల మధ్య కలహాల కాపురం నడుస్తోంటే.. ‘ఫ్యాను’ పార్టీలో స్పీడు జోరందుకుంది. ఇప్పటివరకు కూటమి నుంచి ఒక్కరంటే ఒక్క అభ్యర్థిని ప్రకటించలేదు. ఇక వైఎస్సార్ సీపీ కడప కార్పొరేషన్ మేయర్ అభ్యర్థితో పాటు పులివెందుల, బద్వేలు, కమలాపురం, ప్రొద్దుటూరు నుంచి మున్సిపల్ చైర్మన్లను ప్రకటించి దూసుకుపోతోంది. పైగా ఇప్పటివరకు ప్రకటించిన అభ్యర్థులందరిపై పార్టీ నేతలందరిలో సానుకూలత.. ఐక్యత ఉండడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలేస్తోంది.

వైఎస్ ప్రమీలమ్మ, మున్సిపల్ ఛైర్‌పర్సన్ అభ్యర్థి, పులివెందుల

పోరెడ్డి నరసింహా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి, ప్రొద్దుటూరు

మారుజోళ్ల కవిత, మున్సిపల్ ఛైర్ పర్సన్ అభ్యర్థి, కమలాపురం

రాచపూడి వెంకటసాయికృష్ణ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి, బద్వేల్

ఎన్నికల ప్రక్రియలో లోపించిన పారదర్శకత

- అధికార పార్టీ కనుసన్నల్లో రిజర్వేషన్ల ఖరారు
- జిల్లా యంత్రాంగం తీరుపై విమర్శలు
- కుల, నో డ్యూస్ సర్టిఫికెట్ల జారీకి అడ్డంకులు

సాక్షి టాస్క్‌ఫోర్స్ : జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు సేచ్ఛగా, ప్రశాంతంగా జరుగుతాయా? అనే విషయంలో పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటివరకు ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన విషయాలను పరిశీలిస్తే పారదర్శకత లోపించడం స్పష్టంగా కనిపిస్తోంది. కడప మున్సిపల్ కార్పొరేషన్ తోపాటు జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలు, రెండు నగర పంచాయతీలకు సంబంధించి డివిజన్లు, వార్డుల ఏర్పాటు, రిజర్వేషన్ల ఖరారుపై విపక్షాల నుంచి అనేక అభ్యంతరాలు, విమర్శలు వినిపిస్తున్నాయి. మంగళవారం నాటికే రిజర్వేషన్లను ఖరారు చేసి ప్రకటించాల్సి ఉంది. అయితే, రాత్రి పొద్దుపోయేవరకు చర్చించి అధికార పార్టీ నేతలకు ప్రయోజనం కల్పించే దిశగా వీటిని కల్పించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కడప నగరంలో డివిజన్ల ఏర్పాటుపై తొలుతే అభ్యంతరాలు వచ్చాయి. జిల్లా యంత్రాంగం వీటిని పట్టించుకున్న దాఖలాలు లేవు. అదికార పార్టీ నేతల కనుసన్నల్లోనే ఎన్నికలప్రక్రియ సాగుతోందనే ఆరోపణలు విపక్షాల నుంచి వినబడుతున్నాయి. ఇదిలా ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముఖ్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అడుగడుగునా ఇబ్బందులను కలిగించేందుకు పకడ్బందీ ప్రణాళికతో ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు తప్పనిసరిగా కుల ధ్రువీకరణ, నో డ్యూస్ సర్టిఫికెట్లను సమర్పించాల్సి ఉంటుంది. ఇవి సకాలంలో అందకుండా చేసేందుకు సర్వర్‌లో సాంకేతిక సమస్యలు సృష్టించారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. సచివాలయానికి వెళితే మీ సేవకు వెళ్లాలని, అక్కడికి వెళితే తహసీల్దార్ కార్యాలయాలకు వెళ్లాలని చెబుతున్నారు. తహసీల్దార్లను సంప్రదిస్తే అవి మున్సిపల్ కార్యాలయాల్లో పొందాలని సూచిస్తున్నారు. దీంతో కుల, నో డ్యూస్ సర్టిఫికెట్లు ఎక్కడ పొందాలో అర్థం కాని గందరగోళ పరిస్థితి నెలకొంది. అలాగే ఎన్నికల్లో ప్రయోజనం పొందాలని అధికార పార్టీ నేతలు తమకు అనుకూలమైన అధికారులను ఇప్పటికే బదిలీ చేయించుకున్నారు. ఇలా వివిధ అప్రజాస్వామిక పద్ధతుల్లో స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందాలని అధికార పార్టీ పావులు కదుపుతుండడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

బాలికలకు సమానత్వం కల్పించడం అందరి బాధ్యత

కడప అర్బన్: సమాజంలో బాలికలకు సమానత్వం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా న్యాయ సేవాధికారసంస్థ సెక్రటరీ, జడ్జి ఎస్.బాబా ఫకృద్దీన్ పేర్కొన్నారు. బుధవారం ‘అంతర్జాతీయ బాలికా దినోత్సవం’పై కడపలోని రిమ్స్ నర్సింగ్ కళాశాలలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జడ్జి మాట్లాడుతూ సమాజంలో బాలికలపై వివక్షతను రూపుమాపి, వారికి సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. బాల్యవివాహాల నిర్మూలన, మహిళలు, బాలికలపై జరిగే వేధింపులను అరికట్టేందుకు అమలులో ఉన్న చట్టాలు, రాజ్యాంగం కల్పించిన హక్కులు, ఉచిత న్యాయ సహాయం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రెడ్డి లీల,కడప వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ అశ్విని, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు, పారా లీగల్ వలంటీర్స్, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమరం

- వైఎస్సార్‌సీపీ మున్సిపల్ అభ్యర్థుల జాబితా విడుదల

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలకు సమరశంఖం పూరించింది. ముగ్గురు నేతలను మున్సిపల్ చైర్మన్ అభ్యర్థులుగా అధిష్టానం అధికారికంగా బరిలోకి దించింది. ప్రొద్దుటూరు, బద్వేలు, కమలాపురం మున్సిపాలిటీలకు అభ్యర్థులను ఖరారు చేస్తూ పార్టీ నిర్ణయం తీసుకుంది.


వైఎస్ జగన్‌తో పోరెడ్డి నరసింహారెడ్డి, రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు: పోరెడ్డి నరసింహారెడ్డి ప్రొద్దుటూరు, నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న సీనియర్ నేత పోరెడ్డి నరసింహారెడ్డి పేరును ప్రొద్దుటూరు అభ్యర్థిగా ఖరారు చేశారు. 1985, 1995లో మున్సిపల్ కౌన్సిలర్‌గా పనిచేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శిగా, జిల్లా ఉపాధ్యక్షుడిగా, ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిశీలకుడిగా పనిచేశారు. ప్రస్తుతం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా, జమ్మలమడుగు ఎన్నికల పరిశీలకుడిగా వ్యవహరిస్తున్నారు.మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డికి అత్యంత సన్నిహితుడు. వైఎస్ జగన్ చేపట్టిన ఓదార్పు, పాదయాత్రల్లో చురుగ్గా పాల్గొన్నారు. గతంలో టెక్స్‌టైల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా పనిచేయడంతో వ్యాపార వర్గాల్లో మంచి పరిచయాలు ఉన్నాయి. ఈయన భార్య పేరిట ఉన్న సుజాత ట్రస్టును 2021లో వైఎస్ జగన్ ప్రారంభించారు. కూటమి నుంచి ఎవరు వచ్చినా పోరెడ్డి విజయం ఖాయమనే ధీమాతో పార్టీ వర్గాలు ఉన్నాయి.

బద్వేలు అర్బన్ : బద్వేలు మున్సిపాలిటీ వైఎస్సార్‌సీపీ చైర్మన్ అభ్యర్థిగా రాచపూడి వెంకట సాయిక్రిష్ణ పేరును ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, యువనేత దేవసాని ఆదిత్యరెడ్డిలు ఖరారు చేశారు. ఆర్.వి.సాయిక్రిష్ణ 2008, 2014లలో బద్వేలు కౌన్సిలర్‌గా, 2021లో మున్సిపల్ వైస్‌చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఈయన తండ్రి దివంగత రాచపూడి నాగభూషణం సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీగా సేవలందించారు. మున్సిపాలిటీలోని మొత్తం 40 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఘన విజయం సాధించేలా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పార్టీ పిలుపునిచ్చింది. కూటమి ప్రభుత్వం నుండి ఎలాంటి ఒత్తిళ్లు వచ్చినా ఐకమత్యంతో ఎదుర్కొంటామని నేతలు భరోసా ఇచ్చారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ఆర్.వి.సాయిక్రిష్ణను ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేతో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, ఆర్యవైశ్య ప్రముఖులు సన్మానించారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ బూత్‌కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మాజీ కుడా చైర్మన్ గురుమోహన్, వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల రాష్ట్ర, జిల్లా నాయకులు బంగారుశీనయ్య, అల్లాబకాష్, యద్దారెడ్డి, పుత్తాశ్రీ రాములు, రమేష్‌బాబు, ఎంఆర్ఎఫ్‌రమణారెడ్డి, చెన్నకృష్ణారెడ్డి, టి.వెంకటసుబ్బయ్య, చెన్నయ్య, మౌలాలి, గంగిరెడ్డి, రామచంద్రనాయుడు, రాజేష్, గురివిరెడ్డి, సుబ్బరాజ తదితరులు పాల్గొన్నారు.

వెంకట సాయిక్రిష్ణను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ నాయకులు

కమలాపురం: మారుజోళ్ల కవిత

కమలాపురం: కమలాపురం మున్సిపల్ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా మారుజోళ్ల కవిత పేరును పార్టీ జిల్లా అధ్యక్షుడు పి. రవీంద్రనాథ్ రెడ్డి ఖరారు చేశారు. బుధవారం వార్డుల నాయకులు, కార్యకర్తలతో సమాలోచనలు జరిపిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. కవిత భర్త రఘునాథరెడ్డి, బావ శ్రీనివాసరెడ్డి (ప్రస్తుత మున్సిపల్ వైస్ చైర్మన్), వారి బలమైన బంధుగణం పార్టీ ఆవిర్భావం నుంచి వైఎస్సార్‌సీపీ పటిష్టత కోసం పనిచేస్తున్నారు. కె.అప్పాయపల్లెకు చెందిన కవిత బలమైన రాజకీయ కుటుంబం నుంచి వచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో మారుజోళ్ల కవిత అభ్యర్థిత్వం ద్వారా విజయం నల్లేరుపై నడకేనని అందరి అభిప్రాయం మేరకు రవీంద్రనాథ్ రెడ్డి ఆమెను ఎంపిక చేశారు.

An ISO 9001:2015 Certified Institution
CHAITANYA BHARATHI INSTITUTE OF TECHNOLOGY
(AUTONOMOUS)
Accredited by NBA & NAAC, Recognized by UGC under Section 2(f) & 12(B)
Approved by AICTE, New Delhi and Affiliated to JNTUA, Anantapuramu
Vidyanagar, Proddatur, YSR Dist. Ph.: 9640808099, 9666071779
Website: www.cbit.edu.in, Email: cbitpdtr@gmail.com

NOTIFICATION FOR I B. TECH CATEGORY-B-SEATS & SPOT ADMISSIONS FOR THE ACADEMIC YEAR 2026-27

Applications are invited for admissions into B. Tech 1st year in the following courses under category "B" seats for the academic year 2026-27, and also invited from eligible candidates who are interested in joining B. Tech programs. Candidates can attend the **SPOT ADMISSION.Intake Details for Category B**

Courses	EEE	ECE	CSE	CSE (AI)	CSE(AI&ML)	CIV	MEC
Intake	60	180	360	180	60	30	30
Category 'B' Seats	18	54	108	54	18	9	9

Admission process from 16.10.2026 to 23.10.2026, along with the prescribed fee and original certificates.
The admissions will be as per the orders of the Government of Andhra Pradesh and the guidelines by the competent Authority.
Date: 15.10.2026 S/d CHAIRMAN

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం కడప, ఆంధ్రప్రదేశ్.
బంగారు ఆభరణములు బహిరంగ వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ క్రింది పేర్కొనబడిన ఖాతాదారులు, దిగువ తెలిపిన కెనరా బ్యాంకు బ్రాంచ్‌లలో బంగారు నగలు తాకట్టు పెట్టి, తీసుకున్న ఋణములు చెల్లించాల్సిందిగా బ్యాంకు వారు పలుమార్లు కోరిననూ, నోటీసులు పంపిననూ, వారు తమ బాకీలు చెల్లించలేదు. ఋణము చెల్లించవలసిన కాలము గడిచినందున సదరు బంగారు నగలను మా బ్యాంకు సంబంధిత బ్రాంచ్ ఆవరణలో **తేది.04.12.2026, శుక్రవారం మధ్యాహ్నం 3 గం॥లకు** బహిరంగ వేలము వేసి వారి పేరున ఉన్న బకాయిలు జమకట్టుకొనబడును. ఈ ఖాతాదారులలో ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరగా తెలియజేయడమైనది. వేలము వేసినా బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును మరియు వేలము తదితర ఖర్చులు వారి ఖాతాలకు వ్రాయబడును. ఈ దిగువ ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది. సదరు సెక్యూరిటీలు, బ్యాంకు విధానాల ప్రకారం, ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా, బ్యాంకు యొక్క విధానాలు మేరకు ఋణగ్రహీత ఖర్చులతో బ్యాంకు ద్వారా బహిరంగ వేలంలో వేయబడును.

ప్రొద్దుటూరు గాంధీ రోడ్డు బ్రాంచ్ (6606), ఫోన్: 88863 15940

నెం.	ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	స్థూల బరువు	నికర బరువు
1	164145977146	జింకా నరేష్	7.2 గ్రా॥	6.0 గ్రా॥
2	180474867120	జింకా నరేష్	31.3 గ్రా॥	29.20 గ్రా॥

వేలం నియమనిబంధనలు: (1) వేలంలో పాల్గొనదలచిన వారు **రూ.25,000/-** ధరావత్తు సొమ్మును సంబంధిత బ్రాంచ్లో చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును. ధరావత్తు చెల్లించిన వ్యక్తిని మాత్రమే ఆక్షన్ హాలులోకి అనుమతించబడును. (2) పై నగలను వేలం తేదీనాటికి ఉన్నటువంటి బంగారం ధరను బట్టి రిజర్వు ధర నిర్ణయించబడును. వేలంలో పాల్గొన్నవారు పై వస్తువుల విలువ పరిమాణము, నాణ్యత కొరకు ఎటువంటి వివాదములకు బ్యాంకు బాధ్యత వహించదు. (3) హెచ్చుపాటదారుడు మొత్తం పాట సొమ్మును అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. లేనియెడల ధరావత్తు సొమ్ము కోల్పోవుదురు. (4) పై ఖాతాదారులలో ఎవరికైనా మా బ్యాంకు నందు ఇంకనూ అప్పులు వున్నచో, వేలం ద్వారా మిగిలిన సొమ్మును ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును. (5) బ్యాంక్ సంతృప్తి మేరకు కె.వై.సి. డాక్యుమెంట్ తప్పనిసరిగా సమర్పించవలెను. (6) జిఎస్ టి మరియు ఇతర ట్యాక్సు పాటదారుడే భరించవలెను. (7) ఏకారణం చూపకుండానే వేలం షరతులు మార్చుటకు, వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి సర్వహక్కులు కలిగియున్నవి. (8) ఇతర వివరములకు సంబంధిత బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించవలెను.

తేది: 15.10.2026, ప్రదేశం: కడప సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

సైన్స్ మంత్రం..సృజన తంత్రం

- విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తిని పెంచేందుకు కౌశల్ సైన్స్ క్విజ్ పోటీలు
- 8,9,10 చదివే ప్రభుత్వ విద్యార్థులకు ప్రత్యేకం

పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేస్తున్న సమగ్రశిక్ష రాష్ట్ర అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ రవీంద్రనాథరెడ్డి తదితరులు (ఫైల్)

కడప ఎడ్యుకేషన్,: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఆంధ్ర ప్రదేశ్ శాస్త్ర సాంకేతిక మండలి, భారతీయ విజ్ఞాన మండలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే 'కౌశల్ సైన్స్ క్విజ్ – 2026' పోటీలకు సన్నద్ధమౌతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పిల్లల్లో సైన్స్ పరిజ్ఞానాన్ని పెంపొందించడం, భావి శాస్త్రవేత్తలను తయారు చేయడమే ఈ పోటీల ప్రధాన లక్ష్యం. జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో 8, 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థులు ఈ పోటీలకు అర్హులు. ఆసక్తి గల విద్యార్థుల వివరాలను పాఠశాల కోఆర్డినేటర్లు ఈ నెల 20వ తేదీ లోపు జ్ఞుఃజ్ఞి . ఖిర్ఝుఽ:ౌటజవెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది.

పోటీల షెడ్యూల్ ఇలా...

పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు ప్రతి పాఠశాల నుండి ఒక్కో తరగతికి 10 మంది చొప్పున గరిష్టంగా 30 మంది విద్యార్థులను ఎంపిక చేయాలి. గణితం, విజ్ఞానశాస్త్రం, భూగోళశాస్త్రం/భారత దర్శనం, విజ్ఞానశాస్త్రంలో భారతీయుల కృషి అనే అంశాలపై పోటీలు ఉంటాయి. పాఠశాల స్థాయి ఆన్‌లైన్ క్విజ్: అక్టోబర్ 28న 8వ తరగతి, అక్టోబర్ 29న 9వ తరగతి, అక్టోబర్ 30న 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తారు.

జిల్లా స్థాయి ప్రత్యక్ష పరీక్షలు: నవంబర్ 25

రాష్ట్ర స్థాయి పోటీ పరీక్ష: డిసెంబర్ 30

ప్రత్యేక అంశాలపై పోస్టర్, రీల్స్ పోటీలు:

జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు నవంబర్ 25న జరిగే ప్రత్యక్ష పోటీలలో కింది అంశాలపై పోటీలు ఉంటాయి. 8వ తరగతి విద్యార్థులకు 'హరిత ఇంధన వనరులు – సుస్థిర భవిష్యత్తు', 9వ తరగతి విద్యార్థులకు 'బాధ్యతాయుత కృత్రిమ మేధస్సు – నైతికత' అనే అంశాలపై పోస్టర్ ప్రెజెంటేషన్ పోటీ ఉంటుంది. అలాగే 10వ తరగతి విద్యార్థులకు 'డా. యల్లాప్రగడ సుబ్బారావు జీవితం – పరిశోధనలు' అనే అంశంపై రీల్స్ పోటీ ఉంటుంది.

ఆకర్షణీయమైన నగదు బహుమతులు:

క్విజ్ విభాగం (టీమ్): జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి రూ.6,000, ద్వితీయ రూ.4,500, తృతీయ రూ.3,000 చొప్పున అందజేస్తారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ రూ.15,000, ద్వితీయ రూ.12,000, తృతీయ రూ.9,000 ఇస్తారు.

పోస్టర్, రీల్స్ విభాగం (వ్యక్తిగత): జిల్లా స్థాయిలో ప్రథమ రూ.2,000, ద్వితీయ రూ.1,500, తృతీయ రూ.1,000 ఇస్తారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ రూ.5,000, ద్వితీయ రూ.4,000, తృతీయ రూ.3,000 తో పాటు మెరిట్ సర్టిఫికెట్లు అందజేస్తారు.

గడువు లోగా నమోదు చేసుకోవాలి

ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో 8, 9, 10 తరగతులు చదువుతూ సైన్స్ అంశాలపై ఆసక్తి ఉన్న ప్రతి విద్యార్థి వివరాలను స్కూల్ కోఆర్డినేటర్లు బాధ్యతగా నమోదు చేయాలి. అక్టోబర్ 20వ తేదీ లోపు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలి. గణితం, సైన్స్ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపాలి. **– పి. శ్రీనివాసులరెడ్డి, కౌశల్ జిల్లా కోఆర్డినేటర్.**

ప్రతిభను గుర్తించాలి

గణితం, సైన్స్, సాంఘిక శాస్త్ర సబ్జెక్టుల్లో చురుగ్గా ఉండే విద్యార్థులను ఉపాధ్యాయులు ముందే గుర్తించాలి. కౌశల్ సైన్స్ క్విజ్ పోటీలతో పాటు, పోస్టర్ ప్రెజెంటేషన్, వైజ్ఞానిక లఘు చిత్రాల పోటీల ప్రాధాన్యతను పిల్లలకు వివరించాలి. తరగతుల వారీగా ప్రతిభావంతులను ఎంపిక చేసి, వారిని మానసికంగా సిద్ధం చేయాలి.తగిన ప్రోత్సాహం అందించాలి. **– కేవీ. విజయమోహన్‌రెడ్డి, కౌశల్ స్టేట్ కోఆర్డినేటర్.**

ప్రతి పాఠశాల భాగస్వామ్యం ఉండాలి



కౌశల్ సైన్స్ క్విజ్ పోటీలలో జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల నుంచి విద్యార్థులు భాగస్వామ్యమయ్యేలా సైన్స్ ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు చేపట్టాలి. ఇలాంటి వినూత్న పోటీల్లో పాల్గొనడం ద్వారానే విద్యార్థుల్లోని నిబిడీకృత సృజనాత్మకత, ఆలోచనా శక్తి వెలికివస్తాయి. పాఠశాల కోఆర్డినేటర్లు ప్రత్యేక చొరవ తీసుకుని విద్యార్థులను పోటీలకు సన్నద్ధం చేయాలి. **– షేక్ షంషుద్దీన్, జిల్లా విద్యాశాఖాధికారి**

పాలకొండల్లో ఎర్రచందనం పట్టివేత

అరెస్టయిన స్మగ్లర్లు, స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలతో అటవీశాఖ అధికారులు

కడప అర్బన్: రిజర్వ్ ఫారెస్ట్‌లో ఎర్రచందనం అక్రమ రవాణాపై అటవీ శాఖ అధికారులు ఉక్కుపాదం మోపారు. జిల్లా అటవీ అధికారి కె.బాలరాజు ఆదేశాల మేరకు, కడప రేంజ్ అధికారి కె.ప్రసాద్ నేతృత్వంలోని బృందం బుధవారం తెల్లవారుజామున 3 గంటలకు పాలకొండల అటవీ ప్రాంతంలో దాడి చేసింది. వాహనాల్లోకి ఎర్రచందనం లోడ్ చేస్తున్న నలుగురు తమిళనాడు స్మగ్లర్లను అటవీ సిబ్బంది చుట్టుముట్టి అరెస్ట్ చేశారు. వారి నుంచి 390 కిలోల బరువు గల 20 ఎర్రచందనం దుంగలను, అక్రమ రవాణాకు వాడుతున్న 3 వాహనాలను సీజ్ చేశారు. అరెస్టయిన వారు తమిళనాడులోని తిరువణ్ణామలై జిల్లాకు చెందిన టి. బక్కియరాజ్, గోవిందరాజి చిన్నవెళ్లయ్యన్, ఆర్. సంపత్, వెల్లయ్యన్ రామస్వామిగా గుర్తించారు. నిందితులను తిరుపతిలోని ఎర్రచందన కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు, మిగిలిన నిందితుల కోసం దర్యాప్తు ముమ్మరం చేసినట్లు ఎఫ్ఆర్ఓ ప్రసాద్ తెలిపారు.

యువతిని ఢీకొన్న ఆటో

మైదుకూరు : మైదుకూరు మండలం వనిపెంట వద్ద బుధవారం బైపాస్ రోడ్డుపై నిలబడి ఉన్న వెంగమ్మ అనే యువతిని ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొంది. ఈ సంఘటనలో యువతి కాళ్లకు గాయాలయ్యాయి. మండలంలోని ముసల్కాయనిపల్లె ఎస్సీ కాలనీకి చెందిన ఆమె తోటి కూలీల కోసం ఎదురు చూస్తుండగా ఈ సంఘటన జరిగింది. 108 అంబులెన్స్‌లో గాయపడిన యువతిని మైదుకూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ ఆస్పత్రికి తలించారు.

మార్కెట్ యార్డులో గొడవ

పులివెందుల రూరల్: లోడు దింపే విషయంలో ముగ్గురి మధ్య జరిగిన గొడవ దాడికి దారితీసింది. పట్టణంలోని శ్రీరంగనాథ స్వామి ఆలయ సమీప మార్కెట్ యార్డులో గణేష్, సుధాకర్, మహీధర్‌ల మధ్య ఈనెల 12న తెల్లవారుజామున వివాదం జరిగింది. మాట మాట పెరగడంతో సుధాకర్, మహీధర్‌లు మరికొందరితో కలిసి గణేష్‌ను కొట్టారు. గాయపడిన గణేష్ బుధవారం ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

న్యాయవాదుల రక్షణకు చట్టం చేయాలి

మాట్లాడుతున్న కడప న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జి.వి రాఘవరెడ్డి

– నేటి నుంచి కోర్టు విధుల బహిష్కరణ

కడప అర్బన్: న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టం రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కడప జిల్లా కోర్టులో ఈ నెల 15, 16 తేదీల్లో విధులను బహిష్కరించనున్నట్లు కడప బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.వి.రాఘవరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న ఆందోళనలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.బుధవారం కడప బార్ అసోసియేషన్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ వివిధ వృత్తులు, ఉద్యోగాల్లో ఉన్నవారి రక్షణకు చట్టాలు ఉన్నప్పటికీ న్యాయవాదుల భద్రతకు ప్రత్యేక చట్టం లేకపోవడం విచారకరమన్నారు. ఇటీవల న్యాయవాదులపై పోలీసుల దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో న్యాయవాదులకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని రూపొందించి, దాన్ని సమర్థంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనను ఉధృతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 16న శుక్రవారం న్యాయవాదులు కడప కోర్టు నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించనున్నట్లు తెలిపారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
ఎర్రముక్కపల్లి శాఖ, కడప (01902), వైఎస్ఆర్ కడప జిల్లా.

స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం ప్రకటన (ఇ-వేలం పద్ధతిలో)
ధరావతు సమర్పించుటకు ఆఖరు తేది & సమయం : 10-11-2026, సాయంత్రం గం.04-00 వరకు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 **(యాక్ట్ 54/2002)** క్రింద **అధీకృత అధికారిచే** చేపట్టబడిన దిగువ తెలిపిన వివరముల ప్రకారం ఆస్తి యొక్క స్వాధీనతకు కొనసాగింపుగా దిగువ షెడ్యూల్‌లో తెలిపిన బ్యాంక్ తనఖాలో గల చర /స్థిర ఆస్తులు, దిగువ నిర్దేశించబడిన నియమ నిబంధనలకు లోబడిన **"ఎక్కడ ఉన్నది అక్కడ అలానే" "ఏది ఉంటే అది అలానే"** ప్రాతిపదికన దిగువ తెలిపిన వివరముల ప్రకారం ఇ-వేలం వెబ్ పోర్టల్ **https://www.bankeauctions.com** ద్వారా విక్రయించబడతాయి.

ఋణగ్రహీతలు: **1. శ్రీమతి షేక్ మండెం రీహానా పర్వీన్, భర్త: శ్రీ షేక్ మండెం కాలేషా, 2. శ్రీ షేక్ మండెం కాలేషా, తండ్రి: శ్రీ షేక్ మండెం మహబూబ్ సాహెబ్,** డోర్ నెం.14/704-5, నకాశ్ వీధి, కడప-516001.

బకాయి మొత్తము: **తేదీ: 06.03.2026 నాటికి రూ.98,15,090.00 + రూ.57,42,606.00 + రూ.3,40,528.00 = మొత్తం రూ.1,58,98,224.00** (ఏదైనా చెల్లించిన మొత్తాన్ని మినహాయించి). మరియు వాటికి సంబంధించిన ఖర్చులు
A/c.Nos: 1) 42566011336(H/L), 2) 42630756070(H/L Top-Up) 3) 42624661381 (Suraksha)

స్థిరాస్థి వివరములు:

షెడ్యూల్-సి: పార్ట్-I (పత్రాలలో పేర్కొన్న తనఖా కింద ఉన్న అన్ని ఆస్తులు అనగా ప్రస్తుత ఆస్తులు, స్టాకులు, బుక్ డెబ్ట్స్, రిసీవబుల్స్, వినియోగ వస్తువులు, స్పేర్స్, తనఖా ఉంచిన చర యంత్రాలు మొదలైనవి)
షెడ్యూల్-బి: స్టాకులు మరియు యంత్రాలపై తనఖా.
పార్ట్-II: (తనఖా పత్రాలు/తాకట్టు దస్తావేజులలో పేర్కొన్న విధంగా బ్యాంకుకు తనఖా ఉంచిన స్థిరాస్తుల వివరాలు)
ఐటమ్-1: కడప రిజిస్ట్రేషన్ జిల్లా, కడప అర్బన్ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, కడప నగరం మరియు పట్టణ పరిధి, సర్కాజీపుర (నకాశ్ స్ట్రీట్), 14వ వార్డు, కడప టౌన్ రెవెన్యూ గ్రామ పరిధిలోని ఆస్తి.
సర్వే నెం.57/2బిలో మొత్తం విస్తీర్ణం ఎకరా 2.20సెంట్లు, సర్వే నెం.57/2ఏలో మొత్తం విస్తీర్ణం ఎకరా0.78 సెంట్లు పై రెండు సర్వే నెంబర్లలోని ఎకరా 0.44 సెంట్లలో ఎకరా 0.01 సెంటు, 138 చ.లింకులు మరియు
సర్వే నెం.57/2బిలో ఎకరా 2.20 సెంట్లలో ఎకరా 21 1/2 సెంట్లు. ఎకరా 0.05 సెంట్లలో, 0.03 సెంట్లు, 136 చ.లింకులు పై మూడు సర్వే నెం.ల విస్తీర్ణం కలిపి మొత్తం ఎక.0.04 సెంట్లు, 274 చ.లింకులు.
ప్రస్తుత కొలత: ఎకరా 0.04 సెంట్లు, 266 చ.లింకులు.
హద్దులు: తూర్పు: మార్రి నరసమ్మ స్థలం,పడమర: రోడ్డు, ఉత్తరం: దుల్లా పిచ్చిరెడ్డి ఇల్లు, దక్షిణం: పి.హైదర్‌అలీ ఇల్లు డోర్ నెం.14/703-1
కొలతలు: తూర్పు-పడమర (ఉత్తర వైపు): 40.5అ.లేదా 12.35మీటర్లు, తూర్పు-పడమర(దక్షిణం వైపు):40.5 అ.లేదా 12.35మీటర్లు, ఉత్తరం-దక్షిణం(తూర్పు వైపు): 46 అ.లేదా 14.03 మీటర్లు, ఉత్తరం-దక్షిణం(పడమర వైపు): 46అ.లేదా 14.03 మీటర్లు, మొత్తం విస్తీర్ణం ఎకరా 0.04సెంట్లు,276 చ.లింకులు లేదా 206.47 చ.గజాల స్థలం రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.2496/2019, తేదీ:29.03.2019 ప్రకారం.
ఐటమ్-2: కడప రిజిస్ట్రేషన్ జిల్లా, కడప అర్బన్ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, కడప నగరం మరియు పట్టణ పరిధి, సర్కాజీపుర (నకాశ్ స్ట్రీట్), 14వ వార్డు, డోర్ నెం.14/704, అసెస్‌మెంట్ నెం.1013015511, కడప టౌన్ రెవెన్యూ గ్రామ పరిధిలోని ఆస్తి. సర్వే నెం.57/2బిలోని ఎకరా 0.02 సెంట్లు, 644 చ.లింకులు లేదా 127.125 చ.గజాలు.
హద్దులు: తూర్పు: మార్రి నరసమ్మ స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: జయరామిరెడ్డి, సనపు రెడ్డి మరియు సుబ్బారెడ్డి వారి ఇల్లు, దక్షిణం: ఐటమ్-1లో పేర్కొన్న ఆస్తి.
కొలతలు: తూర్పు-పడమర (ఉత్తర వైపు): 40.5అ. లేదా 12.35 మీటర్లు, తూర్పు-పడమర (దక్షిణ వైపు): 40.5 అ.లేదా 12.35 మీటర్లు, ఉత్తరం-దక్షిణం (తూర్పు వైపు): 28 1/4 అ.లేదా 8.61 మీటర్లు, ఉత్తరం-దక్షిణం (పడమర వైపు): 28 1/4 అ.లేదా 8.61 మీటర్లు,
మొత్తం స్థల విస్తీర్ణం ఎకరా 0.02 సెంట్లు, 644 చ.లింకులు లేదా 127.127 చ.గజాలు.
భవనం ఫ్లింత్ ఏరియా: తూర్పు-పడమర: రెండు వైపులా 12అ.లేదా 3.68 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: రెండు వైపులా 10అ.లేదా 3.05 మీటర్లు, మొత్తం ఫ్లింత్ విస్తీర్ణం: 120 చ.అడుగులు.
రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.3177/2019, తేదీ: 25.04.2019.
మెమోరాండం ఆఫ్ డిపాజిట్ ఆఫ్ టైటిల్ డీడ్స్ దస్తావేజు నెం.137/2024, తేదీ: 08.01.2024 ప్రకారం.

రిజర్వు ధర : రూ.2,02,33,000/- ధరావతు : రూ.20,23,300/- బిడ్ పెంపుదల : రూ.1,00,000/-

ఆస్తుల ఇ-వేలం తేది సమయం : 11-11-2026 ఉ॥ గం.11.00 నుండి మ.12.00 వరకు
పైన తెలిపిన ఆస్తుల యొక్క తనిఖీ తేది మరియు సమయం: తేది.19-10-2026 నుండి 05-11-2026

ఇ.ఎం.డి (ధరావత్తు) సొమ్మును పే ఆర్డర్ / డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా బ్రాంచ్ మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎర్రముక్కపల్లి బ్రాంచ్, కడప (01902) పేరున చెల్లించాలి.

సఫలీకృత బిడ్డరు చెల్లించిన ధరావత్తు (ఇ.ఎం.డి) సొమ్మును అమ్మకంలో భాగంగా జమచేసుకోబడును మరియు సఫలీకృతులు కానీ బిడ్డర్ల ధరావత్తు సొమ్మును తిరిగి ఇవ్వబడును. ధరావత్తు సొమ్ముపై ఎట్టి వడ్డీ ఇవ్వబడదు. అధీకృత అధికారిచే బిడ్డుధర అంగీకరించబడిన 24 గంటల లోపుగా ముందుగా చెల్లించిన బయానా సర్దుబాటుతో విజయుము పొందిన బిడ్డరు అమ్మకపు ధరలో 25% ను వెంటనే జమ చేయవలెను. మరియు మిగిలిన 75% అమ్మకము ధరను అమ్మకపు తేదీ నుండి 15వ దినమున లేక ముందుగా లేదా అధీకృత అధికారి నిర్ణయం మేరకు వ్రాతపూర్వకముగా తెలిపిన అట్టి కాలములోపుగా చెల్లించవలెను. విజయము పొందిన బిడ్డరు చెల్లింపులో విఫలమైనచో ఆఖరుద్వారా ఇంతకు ముందుగా ధరావత్తు చేసిన మొత్తము స్వాధీనము చేసుకొనబడును మరియు ఆస్తి తిరిగి వేలము వేయబడును ఆస్తి/ మొత్తమునకు సంబంధించి విఫలుడైన ఋణగ్రహీతకు ఎట్టి క్లెయిము/హక్కు ఉండబోదు.

అమ్మకము బ్యాంకు వారి నియమ నిబంధనలకు లోబడి జరుగును మరియు ఎలాంటి కారణములు చూపకుండా ఏ ఒక్క లేదా అన్ని ఆఫర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు లేదా రద్దుచేయుటకు బ్యాంక్ వారికి హక్కు కలిగి ఉన్నారు.

బిడ్డర్లు తమ బిడ్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలములో పాల్గొనుటకు ముందుగా **మెస్సర్స్ C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్** వారి వెబ్ పోర్టల్ **https:// www.bankeauctions.com** నందు లభించు ఇ-వేలం యొక్క పూర్తి నియమనిబంధనలను పరిశీలించవలెను. **శ్రీ ధరణి కృష్ణ, మొబైల్ నెం. 9948182222, హెల్ప్ లైన్ నెం.+91-120-4888888, హెల్ప్ లైన్ ఇ-మెయిల్ ఐడి: support@ bankeauctions.com** లో సంప్రదించగలరు.
మరిన్ని వివరాలకు చీఫ్ మేనేజర్ శ్రీ టి.ఎస్.జయ ప్రదీప్, మొబైల్: **81438 52428**, ఇ-మెయిల్ ఐడి: **sbi.01902@sbi.co.in** మరియు రికవరీ ఏజెంట్ మొబైల్: **89197 62965** వారిని బ్యాంకు పనిదినములలో సంప్రదించవచ్చును.

ఆసక్తిగల కొనుగోలుదారు ఏదైనా బ్యాంకు పనిదినములో సంబంధిత అధికారి గారి ముందస్తు అనుమతితో ఆస్తిని తనిఖీ చేసుకొనవచ్చును.

తేది: 13.10.2026, ప్రదేశం: కడప సం/-అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

అవమానం భరించలేక వ్యక్తి ఆత్మహత్య

ఆత్మహత్యకు పాల్పడిన హనుమనుగుత్తి రాము

ఎర్రగుంట్ల: తనపై దొంగతనం నింద వేశారనే మనస్తాపంతో ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఎర్రగుంట్ల పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఎర్రగుంట్ల పట్టణ పరిధిలోని న్యూకాలనీ రైల్వేస్టేషన్ సమీపంలో హనుమనుగుత్తి రాము (37) అనే వ్యక్తి నివాసం ఉండేవాడు. ఇతనికి భార్య రాజ్యలక్ష్మి, ఇద్దరు సంతానం ఉన్నారు. ఇటీవల అదే కాలనీలో నివసించే నాగమణి అనే మహిళ ఇంట్లో బంగారు నగలు కనిపించకుండా పోయాయి. కాగా, ఆ నగలు ఆ తర్వాత సమీపంలోని నాప రాయి బండల వద్ద లభ్యమయ్యాయి. అయితే, ఈ దొంగత నం రామునే చేశాడంటూ కొందరు అనుమానం వ్యక్తం చేశా రు. సమాజంలో తనకు జరిగిన ఈ అవమానాన్ని రాము భరి ంచలేకపోయాడు. తీవ్ర మనస్తాపానికి గురైన అతను.. బుధవారం ఎర్రగుంట్ల ఆర్‌పీఎఫ్ పోలీస్‌స్టేషన్ సమీపంలోని ఓ చె ట్టుకు ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. సమాచా రం అందుకున్న ఎర్రగుంట్ల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం కేసు నమో దు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ నాగమురళి తెలిపారు.

వేతన పరిమితి రూ. 25 వేలకు పెంపు

– రీజనల్ కమిషనర్ రవితేజ కుమార్ రెడ్డి

కడప ఎడ్యుకేషన్: ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆఫీస్ (ఈపీఎఫ్ఓ) తప్పనిసరి కవరేజ్ గరిష్ఠ వేతన పరిమితిని నెలకు రూ. 15 వేల నుండి రూ. 25 వేలకు పెంచినట్లు రీజనల్ పీఎఫ్ కమిషనర్-1 రవితేజ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సవరించిన నిబంధనలు సెప్టెంబర్ 17 నుంచి అమల్లోకి వచ్చాయన్నారు. దీనివల్ల దేశవ్యాప్తంగా అదనంగా 51 లక్షల మంది ఉద్యోగులకు ఈపీఎఫ్, ఈపీఎస్, ఈడీఎల్ఐ సామాజిక భద్రతా ప్రయోజనాలు అందుతాయన్నారు.

యాజమాన్యాలు చేయాల్సినవి:

ఉద్యోగుల రికార్డులను సమీక్షించి అర్హత ఉన్న వారిని గుర్తించి పీఎఫ్ పరిధిలోకి తేవాలి.ఉద్యోగుల యూఏఎన్, ఆధార్, పాన్, బ్యాంక్ వివరాలను ఈసీఆర్ పోర్టల్‌లో నమోదు చేయాలి. పీఎఫ్ చందాలను సకాలంలో చెల్లించాలి. కొత్త నిబంధనల నేపథ్యంలో సెప్టెంబర్ నెల చందాల జమ గడువును అక్టోబర్ 31 వరకు పొడిగించారు. నిర్దేశిత నిబంధనల ప్రకారం అర్హులు పీఎంబీఆర్‌వై ప్రయోజనాలు కూడా పొందవచ్చని, యాజమాన్యాలు ఈ మార్పులను తప్పక పాటించాలని ఆయన కోరారు.

టిప్పర్, ఆర్టీసీ బస్సు ఢీ

- డ్రైవర్లతో సహా పలువురికి గాయాలు

క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన టిప్పర్ డ్రైవర్

ప్రమాదంలో దెబ్బతిన్న టిప్పర్, ఆర్టీసీ బస్సు

మైదుకూరు : మైదుకూరు పరిధిలోని రాయప్పగారిపల్లెకు సమీపంలో బుధవారం సాయంత్రం బళ్లారి – కృష్ణపట్నం జాతీయ రహదారిపై టిప్పర్ – ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో డ్రైవర్లతో సహా బస్సులోని పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి. మైదుకూరు డిపోకు చెందిన బద్వేలు – మైదుకూరు సర్వీస్ బస్సు మైదుకూరుకు వస్తోంది. ఓ నిర్మాణ సంస్థకు చెందిన టిప్పర్ గడ్డంవారి పల్లె వద్దకు వెళ్తోంది. రాయప్పపల్లెకు సమీపంలోని బ్రిడ్జి వద్ద ఎడమవైపు వెళ్లాల్సిన ఆర్టీసీ బస్సును డ్రైవర్ కుడి వైపునకు మళ్లించాడు. అదే సమయంలో ఎదురుగా వస్తున్న టిప్పర్ బస్సు ఢీకొన్నాయి. సంఘటనలో ఆర్టీసీ బస్సు డ్రైవర్ పాలకిట్టి శ్రీనివాసులు (59), టిప్పర్ డ్రైవర్ బాలకృష్ణ (46), బస్సులోని బద్వేలుకు చెందిన ఎర్రబల్లి పరంజ్యోతి (33), ఆమె కుమారుడు వంశీధర్ (11), కుమార్తె యశస్విని (8), మైదుకూరుకు చెందిన సంపత్ కుమార్ (46) మరికొందరికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని 108 అంబులెన్స్‌లో చికిత్స కోసం మైదుకూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. టిప్పర్ డ్రైవర్ బాలకృష్ణ కాళ్లు క్యాబిన్‌లో ఇరుక్కుపోవడంతో జేసీబీతో క్యాబిన్‌ను తొలగించి అతడిని బయటకు తీశారు. బస్సు డ్రైవర్ శ్రీనివాసులను మెరుగైన చికిత్స కోసం ప్రొద్దుటూరుకు రెఫర్ చేశారు. మైదుకూరు పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వెదురు బొంగుల పట్టివేత


స్వాధీనం చేసుకున్న వెదురుబొంగులతో ఉన్న ఆటోలు

ముద్దనూరు: మండల కేంద్రంలో అక్రమంగా తరలిస్తున్న వెదురు బొంగులను అటవీశాఖ అధికారులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. నంద్యాల జిల్లా అహోబిలం ప్రాంతం నుంచి పులివెందులకు ఎలాంటి అనుమతులు లేకుండా మూడు ఆటోలలో వెదురు బొంగులను తరలిస్తుండగా.. పులివెందుల రహదారిపై అధికారులు తనిఖీలు చేసి పట్టుకున్నారు. వెదురు బొంగులతో పాటు మూడు ఆటోలను సీజ్ చేసి రేంజ్ కార్యాలయానికి తరలించినట్లు ఫారెస్ట్ రేంజ్ అధికారి(ఎఫ్ఆర్వో) శ్రీనివాసులు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేశామని, చట్టప్రకారం అపరాధ రుసుము విధించనున్నట్లు ఎఫ్ఆర్వో పేర్కొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■ Govt. సీట్స్ కలవు : GNM, పోస్టు B.Sc, B.Sc నర్సింగ్, డిప్లొమా పారామెడికల్, B.Sc పారామెడికల్ మరియు M.Sc Govt. సీట్స్ కలవు. పూర్తి వివరాలకు సంప్రదించవలసిన Mobile No: 90305 00828 / 78420 39306. [L-1257858]

SERVICES
బంగారం కొనబడును
■ మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్‌క్యాష్, షిఫ్టింగ్ చేయబడును. గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సెల్: 7382114647. [A-1810]

CHANGE OF NAME
■ I, SYED ZAKIR HUSSAIN, S/o SYED MUSTHAFA (OLD NAME) R/O D.NO. 3/1424-3, SOINPURAM, POLICE PETROL BUNK BACK SIDE, KADAPA, YSR KADAPA DISTRICT, ANDHRA PRADESH - 516001. NOW I AM CHANGED MY NAME TO SYED ZAKKARHUSSAIN (NEW NAME). [C-1340429]
■ I, DERANGULA YESUPADAM S/O DERANGULA SUBBARAYUDU (OLD NAME) R/O D.NO. 2/210-B-1, KOTTAM CHURCH, DORASANIPALLE ROAD, CHOWTAPALLI, (G.P), PRODDATUR (MA), YSR KADAPA (DI), A.P. NOW I AM CHANGED MY NAME TO DERANGULA RAJU S/O DERANGULA SUBBARAYUDU (NEW NAME). [C-1340430]

WANTED
■ ప్రముఖ బ్యాంకుల నందు కాంట్రాక్ట్ పద్ధతిలో వర్క్ చేయడానికి ఫిమేల్ స్టాఫ్ కావలెను. Q: ఇంటర్, డిగ్రీ, జీ॥ 21k-29k వాట్సాప్ 9542408919 [SCA26014220]
■ ప్రముఖ దినపత్రికకు కడప జిల్లా వ్యాప్తంగా పనిచేయుటకు నియోజకవర్గ మరియు మండల స్థాయి విలేకరులు, న్యూస్ పేపర్ డిజైనర్లు, జిల్లా ఇంచార్జీ కావలెను. ✆ 9391522600, 9100397039. [C-1321739]
■ కడప, మైదుకూరులో హాస్పిటల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గం॥ల డ్యూటీ 13 వేలు జీతం. ✆ 7702936190, 9885698190. [SCA-26014226]

■ మెన్స్ సెలూన్‌లో వర్క్ చేయడానికి అనుభవం గల బార్బర్ కావలెను. కడప, యర్రముక్కపల్లి. ✆ 9959737074. [C-1340428]
■ శ్రీ గురప్ప స్వామి హోమ్ కేర్ సర్వీస్, కడపలో అత్యవసరంగా మహిళా, పురుష కేర్‌టేకర్స్ కావలెను. పేషెంట్ కేర్, బేబీ కేర్, వంట పనులు మరియు హౌస్‌మేడ్ పనులకు సిబ్బంది అవసరం. వేతనం ₹18,000 – ₹20,000 వరకు. భోజనం, వసతి ఉచితం. ✆ 7416402155. [C-1340836]
■ Wanted Typist with Computer knowledge to work at prominent Advocate & Notary, Opp: Court, Proddatur. ✆ 9666152245. [C-1340422]

WANTED TEACHERS
■ కడప నగరంలో ప్రముఖ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు 6th to 8th మ్యాథ్స్ బోధించుటకు (25k to 28k)3rd to 9th కంప్యూటర్ సైన్స్ (18k to 20k) spoken english (25k to 30k) బోధించుటకు అర్హత అనుభవం కలిగిన టీచర్లు కావలెను. Cont:9292807889 9849794289. [C-1341109]

సాక్షి క్లాసిఫైడ్స్
క్లాసిఫైడ్స్ కొరకు సంప్రదించండి
9705907418
9705944423
9010223797
9010072409

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.